
మినీ కథ

# పుత్రోత్సాహం

సరిత



ఆఫీస్‌లో కూర్చున్నాడన్న మాటే గాని సుబ్బారావు మనసు మనసులో లేదు. చాల అన్యమనస్కంగా గడుపుతున్నాడు. అలా అని సుబ్బారావు పని మంతుడు కాదా అంటే తప్పు. వాళ్ళ ఆఫీస్‌లో అతని తర్వాతే చెప్పుకోవాలి
ఎవర్నయినా-అంత సిన్సియర్ వర్కర్.

పోనీ వాళ్ళావిడ పని మనిషి రాలేదని అతని మీద అరచి వంట లేట్ చేసిందా లేక చీర కొనలేదని అలిగిందా,
వాళ్ళ మావగారు పండక్కి పిలవ లేదా అంటే ఇవేవి కాదండీ, అతని మనసు పాడవటానికి కారణాలు.

చెప్తే మీకు చాల సిల్లీగా అన్పించవచ్చు. కాని అతనికి దాని గురించి చాలా భయంకరమైన ఆలోచనలు కూడా వస్తున్నాయి.

ఇంతకీ అదేంటయ్యా అంటే ఆ రోజు ప్రొద్దున్నే మామూలుగానే లేచి కాలకృత్యాలు తీర్చుకొని భార్య సుందరి ఇచ్చిన కాఫీని అమృతంలా చప్పరిస్తూ చక్కగా షేవింగ్ కార్యక్రమంలో పడ్డాడు. పడి గడ్డాన్నేమయినా తెగ్గొట్టు కొన్నాడా అంటే అదీ కాదు. ఆ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించి స్నానానికి వెళ్ళాడు. కాని ఆ బ్లేడ్‌ని అక్కడ నించి తియ్యటం మర్చిపోయాడు. "అది ఏమయినా పెద్ద నేరమా అనుకొనేరు. కాదండీ అతను స్నానం భోజనం ముగించి బయటకి వచ్చేటప్పటికి లేకలేక పుట్టిన అతని కుమారుడు ఆ పక్కనే ఆడుకుంటున్నాడు. అపుడయినా బ్లేడు తీద్దామను కొన్నాడు కాని భార్య అనేది ఒకత్తి ఉంది కదాని రోడ్డు మించే ఓ కేక పెట్టి అప్పించవటే చక్కా ఆఫీస్‌కి పోయాడు.

కాని తీరా ఆఫీస్‌కి వచ్చి కూర్చున్నప్పట్నించి 'అయ్యో, బాబు ఏం చేస్తున్నాడో బ్లేడ్‌తో చెయ్యి కోసుకోలేదుకదా. ఈ చెవిటి మాలోకానికి నా కేక విన్పించిందో లేదో' అని మాట తొంభైసార్లయినా అనుకుని ఉంటాడు.

"ఛీ, వేనయినా తీసిపెట్టాను కాను, ఇంక ఇక్కడ కూర్చోలేను లీవ్ పెట్టేసి ఇంటికెళ్ళి పోదాం" అని స్వగతంగా అనుకొంటూ లీవ్ లెటర్ రాసి హెడ్‌కి పంపించి సైకిల్ తీసుకుని బయటపడ్డాడు. సైకిల్ మీద ఇంటికి బయల్దేరిన సుబ్బారావుకి రోడ్డుమీద సైకిళ్ళు, రిక్షాలు, టాక్సీలకి బదులుగా, బాబు బ్లేడ్‌తో కాళ్ళ మీద చేతులమీద గీసుకుంటున్నట్టుగాను రక్తం పారుతున్నట్టుగాను కన్పడ్డం మొదలెట్టింది.

ఎలాగైతేనేం ఇంటికి చేరాడు సుబ్బారావు. గబా గబా సైకిల్ స్టాండేసి దానిమీద పడబోయి నిల్దొక్కుకుని, నీళ్ళు తెచ్చుకుంటున్న భార్యని గుద్దేసి ఆవిడ్ని నిలబెట్టి లోపలికి పరిగెత్తాడు. లోపలకెళ్ళి చూసాడు కదా, బ్లేడ్ పక్కనే అతని కుమారుడు సుబ్బరంగా ఆడుకొంటు న్నాడు. ఒక్కసారిగా రిలీఫ్‌గా ఫీలయి గట్టిగా నవ్వేస్తూ, 'బుజ్జీ' అంటూ పైకెగరేసాడు ఆనందంగా, కొడుకుని. పైకెగిరిన బుజ్జిగాడు తండ్రి ఆనందానికి కారణం తెలియక పోయినా, తను కూడ కిలకిలా నవ్వేడు. కొడుకుని ఇంకా నవ్వించాలని ఇంకొంచెం పైకెగరేసాడు. కాని అప్పడే వచ్చిన ఆ పిల్లాడి తల్లి అయ్యో అలా ఎగరెయ్యకండి, భయపడిపోతాడు అని పిల్లాడ్ని తీసుకుని గుండెలకు హత్తుకుంది. ఇంతలో పోయిన కరెంటు వచ్చి ఫాన్ తిరగడం ఆరంభించింది. అప్పడామె వచ్చి "చూశారా ఎంత ప్రమాదం తప్పిందో" అని కోపంగా సుబ్బారావ్‌కేసి చూసింది. సుబ్బారావు పిల్లాడ్ని తీసుకోబోయాడు. ఆమె యివ్వనంది. పిల్లాడు తండ్రి వైపు చేతులు చాపుతూ బోసి నవ్వులు చిమ్ముతూ మీది మీదికి దూకబోయాడు.

సుబ్బారావుకి ఫేన్‌కేసి చూసినప్పడల్లా గుండె ఝల్లుమనేది. తల్లి తల్లే...తండ్రి తండ్రే!

*